*జీవితంలో మనం ఆశించే సుఖాలకు తలుపులు ఎప్పుడూ మూసుకోవు. ఒక తలుపు మూసుకొని వుంటే మరో తలుపు ఎక్కడో తెరుచుకొనే వుంటుంది. ఆ తెరచి వున్న తలుపు కోసం అన్వేషణ మంచిది కాదా?*

# వలస

తెల్లూరు నాగేశ్వరరావు

"వైద్యానికి వయస్సులో వున్న డాక్టర్లూ, వ్యాజ్యానికి వయస్సు మళ్ళిన లాయర్లూ మంచిది" అన్న సుభాషితం వల్ల ఆ నగరంలోని ప్రజలకు గురికామోసు - నారాయణగూడా చౌరాస్తానలభై మీటర్ల దూరంలో మెయిన్ రోడ్డు మీద "క్లినిక్" తెరిచిన నాలుగు మాసాలకే డాక్టర్ నవీన్‌చంద్ర ప్రాక్టీసు పైలాపచ్చీసుగా పెరిగిపోయింది.


వయస్సు రెండున్నర పదులు దాటక పోయినా, అతని మనస్సు మాత్రం ప్రభుత్వం వారి సర్వీసుపై పోలేదు. ప్రైవేటు ప్రాక్టీసు ద్వారానే అటు మానవ సేవా, ఇటు లక్ష్మీసేవా చేస్తూ - జీవితానికి ఆరోగ్యాన్నీ, అర్థబలాన్నీ, అనుభవ సంపదనూ సమకూర్చుకుందామనుకున్నాడు.

నవీన్‌చంద్ర దృష్టిలో అదృష్టమూ, ఆడదాని మనస్సూ ఒకటే! రెండూ చంచలమైనవి: ఊహకు అంతుబట్టనివి. అనుభవానికి అందుబాటులో లేనివి. అందుచేతనే అతను వైద్య వృత్తిని ప్రజాసేవకోసం, ఆదర్శాల సాధనకోసం చేపట్టలేదు. మెడికల్ ప్రాక్టీసును కేవలం మనీ మేకింగ్ ఇన్‌స్ట్రుమెంట్‌గా భావించి, క్లినిక్ తలుపులు తెరిచాడు. ఒన్ వే ట్రాఫిగ్గా మనీ "ఫ్లో" ప్రారంభమైంది. ప్రాక్టీసు లెవెల్ రోజుకు మూడొందలు కావటానికి మూడు మూళ్ళు తొమ్మిది నెలలు పట్టలేదు.

సంవత్సరం గడిచాక ఆదాయాన్ని చూసుకుంటే - మదించిన ఏనుగు స్ఫురణ కొచ్చింది. "ఇంత డబ్బు ఏం చేసుకోవాలి?" అన్న ప్రశ్న ఎదురైంది. పెళ్ళి గాని స్త్రీ అనుభవంలో అక్షరాభ్యాసం చేసుకొని, "మావాడు" అని సగర్వంగా చెప్పుకోవటానికి అమ్మా, నాన్నా లేని నవీన్‌చంద్రకు. అయితే ఆ డబ్బును చలివేంద్రంలో మంచినీటిని దానం చేసినంత సులభంగా నలుగురికీ పంచిపెట్టే ఆలోచన అతని కెప్పుడూ రాలేదు. పైపెచ్చు ద్రవ రూపంలో వున్న ద్రవ్యాన్ని కాంక్రీట్ రూపంలోకి మార్చి ఓ భవనం నిర్మించుకుందామనుకున్నాడు. అనుకోవడమే తడవుగా గాంధీనగర్‌లో ఏడొందల యాభై మీటర్ల స్థలం కొన్నాడు. మూడు వేల మూడొందల అరవై నాలుగు అడుగుల ప్లింత్ ఏరియాతో కిందాపైనా అయిదు బెడ్‌రూమ్‌ల ఆధునిక భవనానికి ప్లాన్ వేయించాడు. కార్పొరేషన్ వారి చేత మూడురోజుల్లో ఆమోదింపజేయించాడు.

గాంధీనగర్‌లో భవనం పూర్తయ్యేలోపు డాక్టర్ నవీన్‌చంద్ర ప్రాక్టీసు రోజుకు అయిదొందల స్థాయికి పెరిగింది.

అంత ఘనమైన ప్రాక్టీసూ, ఆధునిక సౌకర్యాలుగల అందమైన సొంత భవనమూ, బ్యాంకులో కరెంట్ అకౌంట్ బ్యాలెన్సూ, ప్రీమియర్ పద్మినీ కారూ, సికింద్రాబాద్ క్లబ్‌లో మెంబర్‌షిప్పూ, అన్నింటికీ మించి యిరవై ఆరేళ్ళ వయస్సూ, ఆ వయస్సుకు తగ్గ వర్చస్సూ, ఆ వర్చస్సులో అంతులేని ఆకర్షణా, ఇన్ని హంగులున్న నవీన్‌చంద్ర వెంట పెళ్ళిగాని అమ్మాయిల తలిదండ్రులు యెందుకు వేటకు బయల్దేరలేదనే సందేహం యెవరికైనా కలుగుతుంది. కాని ఆ విషయంలో అతను నిప్పుకన్నామిన్న. "మా



అమ్మాయి ఆధునిక రంభ" అని. "మా అమ్మాయి మెడిసిన్ మొదటిసారే" ప్యాసైంది" అనీ. "మా అమ్మాయితో పాటు ఆరులక్షల నగదు బహుమతి ఇస్తాం" అనీ- ఎంతోమంది అతన్ని అక్రోచ్ కావడానికి అన్నివిధాలా ప్రయత్నించారుగానీ, పెళ్ళి విషయంలో అతను ఏర్పరుచుకున్న అగ్ని వలయాన్ని ఎవ్వరూ అధిగమించలేకపోయారు.

మరి నవీన్ చంద్ర పెళ్ళిచేసుకోడా?

ఆజన్మాంతం బ్రహ్మచారిగానే వుండి పోతాడా?

అయితే ఈ సంపాదనా, ఇల్లూ, పేరూ, ప్రాక్టీసూ, పచ్చిబద్దలూ ఎందుకూ?

—అనుకుంటారు అందని ద్రాక్షపళ్ళనీ్న పుల్లనా అని అభిప్రాయపడేవాళ్ళు.

కాని పెళ్ళిని గురించి నవీన్‌చంద్ర ఉద్దేశం వేరు. తాను జన్మలో పెళ్ళిచేసుకుంటే, ప్రమోదనే పెళ్ళిచేసుకోవాలి. మరో స్త్రీకి తన జీవిత ప్రాంగణంలో అడుగుపెట్టడానికి ప్రవేశంలేదు. అయిదేళ్ళ క్రితం చేసుకున్న ఆ దృఢ నిశ్చయమే అతనిలో అవ్యక్తమైన ప్రతిజ్ఞగా ఉండిపోయింది.

ప్రమోద అతని క్లాస్‌మేట్- స్కూలు ఫైనల్, ఇంటర్మీడియెట్‌లో. ఇద్దరూ గుంటూరులో చదువుకున్నారు. అప్పుడే గాఢంగా ప్రేమించుకున్నారు. సినిమాలకూ, షికార్లకూ స్వేచ్ఛగా తిరిగేవారు. సాయంత్రాలలో హోటల్స్‌లో ఫామిలీ రూమ్స్‌లో గంటల తరబడీ కబుర్లు చెప్పుకొనేవారు. జీవితాన్ని గురించి, భవిష్యత్తులో బ్రతికే విధానాన్ని గురించీ, ఆదర్శ దాంపత్యాన్ని గురించీ పథకాలు వేసుకుని, పరవశించిపోయేవారు. కాని ఆ ప్రేమ, పథకాలు, పరవశత్వమూ నిజంకాని కలగా మిగిలిపోయింది.

నవీన్‌చంద్ర మెడిసిన్ ఫైనలియర్‌లో వుండగానే ప్రమోదకు పెళ్ళయింది.



## జన్మరహస్యం

"నేను ఎట్లా పుట్టాను మమ్మీ" అంటూ ఓ కుందేలు పిల్ల అస్తమానం తల్లిని వేధించడం మొదలెట్టింది.

చివరకు విసుగెత్తిన కుందేలు పిల్ల తల్లి "నువ్వు మెజీషియన్ టోపీలోంచి పుట్టావని" చెప్పి సమాధానపరిచింది.

★

## అనురాగ దాంపత్యం

వృద్ధ దంపతులు తమ యాభయ్యవ పెళ్ళి రోజు జరుపుకుంటున్న సందర్భంలో "ఏమండీ! ఇన్నేళ్ళ సుదీర్ఘమైన సంసార జీవితంలో నాకు విడాకులియివ్వాలని ఎప్పుడైనా అనిపించిందా" అని అడిగింది భార్య అనురాగ స్వరంతో—

"విడాకులు అనుకోలేదు.... హత్య చెయ్యాలని తప్ప" అన్నాడు భర్త తాపీగా.

★

పాత చిట్టాలు ఎప్పటికీ మాసిపోవు. కాకపోతే బ్యాలెన్సును కోల్పోతాయి.

★

## కదలని పయసులు

"ఏమిటి మీ ఇంట్లో సందడి?"

"శ్రీమతి అయిదో వార్షికోత్సవం"

"వివాహ వార్షికోత్సవమా?"

"అప్పే. కాదు. ఆమె ముప్పైఏళ్ళ పుట్టిన రోజుకి అయిదో వార్షికోత్సవం."

★

## సూపర్ సానులు

శబ్దవేగంతో వెళ్ళే సూపర్‌సానిక్ విమానం ఎక్కిన ఇద్దరు మహిళలు పైలట్‌ని చిన్న కోరిక కోరారు. మేం ఇద్దరం కొంచెం మాటాడుకోవాలి. మరీ శబ్దమంత వేగంగా నడపవద్దని వారి అభ్యర్థన.

---

## డేటా ప్రోసెసింగ్

అప్లికేషనుకి? బయోడేటా:

ఉద్యోగానికి? అభయోరామ్మటా!!

—నిష్టల వెంకట్రావ్

## గేరు మార్పు

సిటీ బస్సులో వెళ్తున్న రామతులశమ్మ గారికి తను దిగవలసిన స్టాపు వెళ్ళిపోయిందేమోనని సందేహం కలిగింది. చేతులో వున్న గొడుగుతో డ్రైవర్ భుజం తట్టి "రాఘవయ్యపార్కు యిదేనా" అని అడిగింది.

"కాదండీ, ఇది నా భుజం" అన్నాడు డ్రైవరు గేరు మారుస్తూ.

★

## విమానవతి

సరోజ మెళ్లో సన్నటి చైను వేసుకుంది. ఆ చైనులో లాకెట్‌కి బదులు చిన్న విమానం బొమ్మ వేయించింది. "శేఖర్ విమానం ఎలావుంది" అని అడిగింది మెడలో చైన్ చూపిస్తూ.

"విమానం కంటె అది దిగిన ప్రదేశం మాత్రం అద్భుతంగా వుంది" అన్నాడు శేఖర్.

★

## నిత్య సత్యం

చాలామంది కుటుంబ పెద్దలు తమ వంశవృక్షం గురించి మూడువందల ఏళ్ళు వెనక్కుపోయి అలవోకగా చెప్పగలరు. కాని, నిన్న రాత్రి తమ పిల్లలు యెక్కడకు వెళ్ళిందీ మాత్రం చెప్పలేరు.

★

## అంతా కంగారు

మగ కంగారూ "మన చంటిపిల్ల ఏది" అని అడిగింది అప్పుడే బజారు వెళ్ళొచ్చిన భార్య కంగారూని.

"అయ్యో! ఎవడో జేబుకొట్టేశాడు" అని బావురుమంది భార్య కంగారు.

★

కాలేజీ నోటీసు బోర్డులో ఇలా వుంది:
"తరగతిలో వెనుక సీటు కావాలనుకునే విద్యార్థులు ముందుగా రావాలి."

---

శంకరాభరణం (విభూతి)

వివాహకాలంలో ఇచ్చేది ఆభరణం!
విడాకు లనంతరం ఇచ్చేది భరణం!

—నిష్ఠల వెంకట్రావ్

---

పెళ్ళిళ్ళు పూర్వ నిర్ధారితాలు కావడంవలనేమో అటు ప్రమోదా, ఇటు నవీన్‌చంద్ర ఆ పెళ్ళిని ఆపుచేయలేకపోయారు. పెళ్ళిని ఆపుచేయడానికి ఇద్దరూ శాయశక్తులా ప్రయత్నించారు. కాని నూటికి తొంభై తొమ్మిది సందర్భాల్లో వివాహం ద్వారా ప్రేమ సాఫల్యాన్ని పొందనట్లే వారి విషయంలో కూడా మొండిచెయ్యే చూపెట్టింది.

నవీన్‌చంద్రకు అప్పటికే తల్లిదండ్రులు గతించారు.

ప్రమోదకు తల్లిదండ్రులుండీ ఆ పెళ్లి కాకుండా చేశారు. "నువ్వు ఆ అబ్బాయిని పెళ్ళి చేసుకుంటానని మంకుపట్టు పట్టావంటే మేం ఇద్దరమూ గుక్కెడు విషం పుచ్చుకు చస్తాం" అన్నారు తల్లిదండ్రులు. ప్రేమాగ్నిజ్వాలల్ని పెదవులు దాటనీయకుండా దిగమింగడంకంటె ఏమీ చేయలేకపోయింది ప్రమోద.


తనప్రేమ విఫలం కావడంతో, నిరాశానిస్పృహలకు తట్టుకోలేక ఆ సంవత్సరం చదువు మానేశాడు నవీన్‌చంద్ర. గదిలోనే కూర్చుని అజ్ఞాతవాసం గడిపాడు. గడ్డం పెరిగింది, మొహం పీక్కుపోయింది. కళ్ళచుట్టూ నలుపుఏర్పడింది. చిక్కిపోయాడు. తిండిమీద ఆసక్తిపోయింది. ప్రపంచంపై, నమ్మకాలపై, విలువలపై రోతపుట్టింది. కొంతమంది స్నేహితులు పూనుకొని అతని మనస్సునుమార్చి, ముందున్న జీవితంపై మమకారం కలిగించి, పెరిగిన గడ్డాన్ని గీయించి, కడుపునిండా అన్నం తినేట్టుచేసి, మళ్ళీ కాలేజీకి అతన్ని పంపించారు. "జీవితంలో మనం ఆశించే సుఖాలకు తలుపులు ఎప్పుడూ మూసుకోవు. ఒక తలుపు మూసుకొనివుంటే, మరో తలుపు ఎక్కడో తెరుచుకొనే వుంటుంది. మూసుకున్న తలుపుకేసిచూస్తూ మిగిలిన జీవితాన్ని విషాదం చేసుకొనేకంటే, తెరచి వున్న మరో తలుపుకోసం అన్వేషించడం మంచిది." అని ఓ మిత్రుడు యిచ్చిన సలహాను పాటించి నవీన్‌చంద్ర మళ్ళీ మనిషి అయ్యాడు. మెడిసిన్ పూర్తి చేశాడు. కాని పెళ్ళిమాట తలపెట్టలేదు.

ఆంతరంగిక ప్రపంచంలో ప్రమోద రూపురేకలతో ఓ దేవాలయాన్ని నిర్మించుకొని నిత్యమూ ఆమెను ఆరాధిస్తూనే వున్నాడు నవీన్‌చంద్ర. ఆ ఆరాధనా బలంతో బ్రతుకును యాంత్రికంగా గడుపుతున్నాడు.

ఎం.ఎస్సీ.లో ఫస్టు క్లాసు తెచ్చుకున్న ఓ యువకుడ్ని పెళ్ళి చేసుకుంది ప్రమోద. శుభలేఖ వచ్చిందిగానీ ఆ పెళ్ళికి వెళ్ళలేదు నవీన్‌చంద్ర. శుభలేఖ చూసి ఆమె భర్త పేరు ప్రసాద్ అనుకున్నాడు.

ప్రసాద్ ఆమె బంధువర్గంలోనివాడే. అతని తల్లి మరణించేటప్పుడు "మీ అబ్బాయికి మా అమ్మాయినిచ్చి పెళ్ళిచేసి జీవితంలో అతను అభివృద్ధిలోకి పోయేటట్లు చూస్తాను" అని ప్రమోదతండ్రి వాగ్దానం చేశాడట. ఆ వాగ్దానం ప్రకారమే తన కూతుర్ని అతనికిచ్చి ఆయన పెళ్ళి చేశాడు. ఆతర్వాత ప్రమోద యెక్కడుందో నవీన్ చంద్రకు సరీగ్గా తెలియదు. ఆమె భర్తకు బొంబాయిలో ఒక ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగం వచ్చిందనీ, ఆమె అక్కడ వుంటోందనీ మూడేళ్ళక్రితం అతనితోఎవరో చెప్పారు. అంతకు మించి వివరాలేమీ తెలియవు.

ప్రమోదనుంచి అతనికెప్పుడూ ఉత్తరంకూడా రాలేదు. కాని నవీన్‌చంద్ర



# స్వభావ కవిత

ఆకాశం మన్నుతిన్న పాములా
 బ్రేవ్‌మని త్రేన్చింది!

ఒంటి కాలిమీద నిలబడి
కొంగ జపంచేస్తున్న సముద్రం కేసి
రెండు నక్షత్రాలు చెట్టుకొమ్మలా
పళ్ళికిలించాయి

మందహాసంతో ప్రవహిస్తున్న
సెలయేటి పళ్ళ మధ్య
గూడు విడిచిన పక్షులు
గుచ్చుకున్నాయి

రక్తంలో పుట్టిన మనిషి
ఎగురుతున్న విమానాన్ని
కోరలతో పట్టుకొని
కరకర నమిలేశాడు

రోడ్డుపక్కన ఆరిపోతున్న దీపాలు
ఆవులిస్తూ చిటికెలు వేస్తున్నాయి
కొండమీద మొల్చిన తాటిచెట్టు
పరుగు పరుగున వెళ్ళి
బండరాతిని చూసి
మండిపోయింది

మృత్యుముఖంలో వున్న మానవుడు
కళేబరాల గుట్టమీద కూచుని
కాకుల్ని తోల్తున్నాడు

ఆశల చీకటిలో
రోకటి పాటల మధ్య
నిర్వేదం నీరు తాగుతోంది

తిరగలిలో చిక్కుకున్న చంద్రుడు
దివిటీకోసం
తడువుకుంటున్నాడు

సముద్రపు లోతుల్లో
సంధ్యాసమయం చూసిన
రాబందుపిట
రెపరెపా రెక్కలు కొట్టుకుంది

గేటుకాపలా వాడి ఎర్రదీపం
రవికె విప్పి
రక్తపుటేరులో స్నానంచేస్తోంది
ఆకాశం వీపుమీది
రాచపుండుకు
ఆపరేషన్ జరిపి
నెత్తురు వాన కురిసింది

నెత్తురు వానకు లేచిన
పచ్చరంగు గడ్డికి
నీలం పూలు పూసి
నింగి ముఖాన్ని వెక్కిరించాయి

మురికి రాత్రిలో చిలిపిచేష్టలు చేస్తున్న
కలిపురుషుడి కడుపులో ఆకలి మంటలు
తెగిన తీగల మోతలో చెవిటి కన్నులు
 చెప్పే
వ్యథల కథల జేగంటలు

మూలనున్న ముసలమ్మలా
ముడుచుకుపోయిన ప్రపంచం
పక్కవాడి పంచకింద
పడుక్కుంది!

—రావి కొండలరావు

---

మనో నేత్రంనుంచి ఇప్పటికీ ఆమె అదృశ్యం కాలేదు. సజీవంగానే వుంది.

ఆ రోజు మధ్యాహ్నం డాక్టరు నవీన్ చంద్ర క్లినిక్‌నుంచి ఇంటికి వెళ్ళేటప్పటికి నాయర్ అమెరికా నుంచి వచ్చిన ఓ కవరు అందించాడు. ఎవరి దగ్గర్నుంచి వచ్చిందో చూసి, టేబుల్‌మీద పెట్టాడు భోజనంచేశాక, విశ్రాంతిగా బెడ్‌మీద పడుకుని, దాన్నివిప్పి చదువుకున్నాడు. మిత్రుడు వెంకట్రావునుంచి ఆ ఉత్తరం.

"నీ ఉత్తరం అందింది.... ప్రాక్టీసూ, సంపాదనా జోరుగా వున్నాయన్నావు. సంతోషం అయితే జీవితానికి ముఖ్యమైంది లోపించడంవల్ల మనస్సుకు శాంతిలేదని వ్రాశావు. నీ అశాంతీ, బాధా, జీవితంలో నువ్వు పోగొట్టుకున్న విలువలూ, జీవితం పట్ల నువ్వు పెంచుకున్న నిర్లిప్తతా.... అన్నింటినీ. నీ ఆప్త మిత్రునిగా సహృదయంతో అర్థం చేసుకున్నాను జీవితానికి కావల్సింది నిర్దయగా సంపాదించడంకాదు జీవితంలో వుత్తరోత్తరా స్థిరపడటానికీ, శాంతిని పొందటానికీ వయస్సులో అనుభవించాల్సిన వర్తమాన సౌఖ్యాల్ని వొదులుకొని భవిష్యత్తుమీద విశ్వాసంలేని కొంతమంది బీదగా బ్రతుకుతారు. ఆ బ్రతుకులు నిస్సారమైనవి. వయస్సు ముదిరాక వెనక్కి తిరిగి చూసుకుంటే శ్రమఫలితం మునిమాపుగానే మిగిలిపోతుంది. నీ పరిస్థితి సంపూర్ణంగా గ్రహించిన నేను ఓ సలహా యిచ్చేందుకు సాహసిస్తున్నాను. అక్కడున్న ఆస్తులన్నీ అమ్మేసి యిక్కడకురా. జీవితమంటే యేమిటో ప్రత్యక్షంగా తెల్సుకోవచ్చు. అనుభవించవచ్చు. దేశం మారితే పాత జ్ఞాపకాలుకూడా మాసిపోతాయి. కొత్త దేశంలో కొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చు. నువ్వు వస్తానంటే అరేంజ్‌మెంట్లన్నీ స్వయంగా చేస్తాను. సెటిల్ అయ్యేదాకా నా దగ్గరే వుండొచ్చు. నా సలహా నచ్చితే వెంటనే వుత్తరం వ్రాయి...."

వెంకట్రావు సలహా నచ్చింది డాక్టర్ నవీన్‌చంద్రకు. దేశం మారితే, పాత జ్ఞాపకాలు పోవచ్చు. ప్రమోదను మర్చిపోవచ్చు. ఆమెను మర్చిపోతే, మర్చిపోగలిగితే. జీవితంలో ఈ అశాంతి, అనిశ్చిత స్థితి. అగమ్యం తొలగిపోతాయేమో! అట్లా ఆలోచిస్తూనే నిద్రపోయాడు.

సాయంత్రం అయిదున్నరకు మెలకువ వచ్చింది నవీన్‌చంద్రకు. పక్కింటివారి కొబ్బరిచెట్లమీదనుంచి సాయంత్రపు మెత్తనికాంతి మెరుస్తూ గది కిటికీ ట్రాన్స్‌పరెంట్ గ్లాసులోంచి పడుతోంది. బెడ్‌మీదనుంచి లేస్తూనే వెంకట్రావు ఉత్తరం మళ్ళీ చూశాడు. మనస్సులోని నిర్ణయం దృఢతరమైంది.

నాయర్ తెచ్చిన టీ త్రాగి, వెంకట్రావుకు వెంటనే ఉత్తరం వ్రాశాడు- తాను అమెరికా తప్పకుండా వస్తానని. ఆ ఉత్తరాన్ని ఆ సాయంత్రమే పోస్టులో వేయించాడు. జీవితానికి ఎంతో రిలీఫ్ వచ్చినట్లయింది.

ఆ సాయంత్రం క్లినిక్‌కు వెళ్ళలేదు డాక్టర్ నవీన్‌చంద్ర. స్నానం చేసి, ఫ్రెష్‌గా తయారై, కారు తీసుకొని సికింద్రాబాద్ క్లబ్‌కెళ్ళాడు - మనస్సంతా "జానీవాకర్ స్వింగ్"లా వుండగా.

* * *

డాక్టర్ నవీన్‌చంద్ర క్లినిక్‌కు వెళ్ళడం మానివేశాడు. క్లినిక్‌కు వున్న బోర్డును కూడా తీసివేయడంతో అతని అభిమానులైన రోగులకు ఎంతో నిరాశ కలిగింది. మొదట్లో కారణం తెలియక తర్జనభర్జనలాడుకున్నారుగానీ, ఆ తర్వాత అతను పై చదువులకు అమెరికా వెడుతున్నాడని తెల్సుకున్నారు. క్లినిక్‌లోని సిబ్బందికంతా పరిహారం ఇచ్చి ఘనంగా సొమ్ము యిచ్చి సంతృప్తిపర్చాడు.

గాంధీనగర్‌లో కొత్తగా కట్టిన ఇంటిని అమ్మడానికి బేరం పెట్టాడు.

అమెరికా వెళ్ళడానికి ఏర్పాట్లన్నీ చేసుకుంటూవుండగా, ఒక రోజు సాయంత్రం అతని దగ్గరకు శ్రీధరమూర్తి వచ్చాడు. అతను నవీన్‌చంద్రకు క్లాస్‌మేట్. హౌస్ సర్జన్ కాగానే అత్తగారి సొమ్ము మీద అమెరికా వెళ్ళాడు.

"ఏమిటోయ్! ఇక్కడ ప్రాక్టీసుమాని అమెరికా వెళుతున్నావట. నిజమేనా!" అన్నాడు శ్రీధరమూర్తి కుశల ప్రశ్నలయ్యాక.

"అవును. ఆ దేశం యెల్లా వుందో చూద్దామని...." అన్నాడు నవీన్‌చంద్ర.

"బ్రహ్మాండంగా వుంటుంది. మన శక్తికొద్దీ సంపాదన. ఖర్చుకొద్దీ జీవితం. అన్నట్టు ప్రమోదవాళ్ళుకూడా అక్కడే వుంటున్నారు...."

షాక్ తిన్నట్టుగా మొహం పైకెత్తాడు నవీన్‌చంద్ర.

అది గమనించకుండానే శ్రీధరమూర్తి చెప్పుకు పోతున్నాడు.

"ఆమె భర్తకు డిట్రాయిట్‌లో వుద్యోగమట. పి. హెచ్‌డి. చేశాడట. న్యూయార్క్ యెయిర్ పోర్ట్‌లో అయిదారు నెలల్రకితం నాకు కనబడ్డారు ఆ దంపతులు. వాళ్ళకో అబ్బాయి. హాపీగానే వున్నారు ఆ తర్వాత వాళ్ళతో కాంటాక్టు లేదు నేనిక్కడకు వచ్చికూడా రెండు నెలలైంది. ఈ నెలాఖరుకు పోతున్నాను. టికెట్స్ కూడా కన్‌ఫరమ్ అయ్యాయి...."

అతను ఏం చెబుతున్నాడో నవీన్‌చంద్ర వినడంలేదు. ఆమె అమెరికాలో వున్న మాట వినగానే నవీన్‌చంద్ర మొహంలో రంగులు మారాయి. ఆ మొహంలో సాగర గంభీరత ఆకస్మికంగా ఆవరించింది. ఆలోచనలకు అవకాశం లేకుండా మెదడు మొద్దుబారింది.

మరి కొంచెంసేపు కూర్చుని, అమెరికాలో తన అడ్రసుగల కార్డును ఇచ్చి వెళ్ళిపోయాడు శ్రీధరమూర్తి.

ప్రమోద భర్తతో అమెరికాలో ఉంటూన్నదని తెల్సినా- తాను అమెరికా వెళ్ళే ప్రయత్నాలు మానలేదు డాక్టర్ నవీన్‌చంద్ర.

ఒక బ్రోకర్‌ద్వారా ఇల్లు అమ్మకానికి బేరం కుదిరింది. ఆ బేరంలో నవీన్‌చంద్ర ఏమాత్రం ఆసక్తి కనబర్చి, జోక్యం కలిగించుకోలేదు. అమ్మే వ్యవహారాన్ని పూర్తిగా బ్రోకరుకు వొదిలేశాడు. కొనే వాళ్ళు ఇంటిని తనిఖీ చేసినప్పుడు అతను ఇంట్లో లేదు. అగ్రిమెంట్ ఫారాన్ని బ్రోకరు తీసుకురాగా, అతను ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెట్టాడు. ఇల్లు కొన్న పార్టీ పేరుకూడా అతను చూడలేదు.

రిజిస్ట్రేషన్ తేదీ నిర్ణయమైంది.

దస్తావేజుల మీద కూడా యాంత్రికంగా సంతకాలు చేశాడు నవీన్‌చంద్ర.

ఆ రోజు పదకొండు గంటలకు కారులో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు తాపీగా వెళ్ళాడు నవీన్‌చంద్ర. అంతకు ముందే అక్కడకు వెళ్ళిన బ్రోకర్ అన్ని పత్రాలనూ దాఖలుచేసి, సబ్ రిజిస్ట్రార్‌తో మాట్లాడి, రిజిస్ట్రేషన్ తతంగం పది నిముషాల్లో ముగిసే ఏర్పాట్లు చేశాడు.

అడ్వాన్సు పోగా, మిగతా సొమ్ము చెక్కు రూపంలో సమర్పిస్తూన్న పార్టీని చూసి తల దిమ్మ వొదిలేంతగా "స్టన్" అయ్యాడు నవీన్‌చంద్ర. ఆ చెక్కు ఇచ్చింది ప్రమోద తండ్రి సుబ్బరామయ్య.

---

చురకలు :

## పాపం!

రాత్రి కలలన్నీ వండేసుకుంటారు
అవి తెల్లారేసరికి పాచి
పోతుంటాయి

అలిశెట్టి ప్రభాకర్

---

ఆయన కూడా ఒక రకంగా అమితంగా ఆశ్చర్యపోయాడు. డాక్టరు నవీన్‌చంద్ర అంటే ఎవరో అనుకున్నాడు. "చంద్ర" గానే అతను ఆయనకు తెలుసు.

"మీరు కొన్నారా ఇల్లు!" అన్నాడు నవీన్‌చంద్ర సంభ్రమంగా.

"అవును. నా కోసం కాదు. మా అమ్మాయి ప్రమోదకోసం." అన్నాడు సుబ్బరామయ్య బరువైన కంఠంతో.

"ఆమె .."

"ప్రస్తుతం అమెరికాలో వుంది వచ్చే నెల ఇక్కడికి కొస్తుంది. ఇక్కడే వుండిపోతుంది...."

"మరి భర్త వుద్యోగం...."

సుబ్బరామయ్య సమాధానం చెప్పలేకపోయాడు. వరదలాంటి దుఃఖం ముడతలు పడ్డ ఆయన మొహంమీదకు వొక్కుమ్మడిగా దూకగా, పైపంచను అడ్డుపెట్టుకొని మొహాన్ని పక్కకు తిప్పుకున్నాడు.

బ్రోకర్ బలరాం చెప్పాడు.

"మీకు తెలియదాండీ! మూణ్ణెల్లక్రితం వారి అల్లుడు "హేమరేజ్" వల్ల సడెన్‌గా అమెరికాలో పోయాడు. కూతురు వచ్చి యిక్కడ వుండటానికే ఈ యిల్లు కొనటం...."

దీపావళి
శుభాకాంక్షలతో!

